10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం 28 డిసెంబర్ 2024 పేజీలు 8



అసంపూర్తి డబుల్ ఇండ్లలో ఆకుల సతీష్ క్షేత్రస్థాయి పరిశీలన..

## అప్పుడు బీఆర్ఎస్..! ఇప్పుడు కాంగ్రెస్..!

# "దొందూ దొందే"..!

తొమ్మిదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో పబ్బం గడిపిన..! నేతల వైఖరికి నిదర్శనం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం అంటూ తీవ్ర విమర్శలు వస్తున్నాయి.. పేదోడి సొంతింటి కలను నిజం చేస్తున్నామని నమ్మబలికిన నేతల అలసత్వానికి సాక్ష్యాలుగా..! పలు ప్రాంతాల డబుల్ ఇండ్ల అసంపూర్తి కట్టడాలను శుక్రవారం ఆకుల సతీష్ టీమ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. బౌరంపేట్, గాగిల్లాపూర్, దుండిగల్ ఫేజ్-2 లలో అసంపూర్తిగా ఉన్న డబుల్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఆకుల సతీష్ పేర్కొన్నారు.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం..! రాష్ట్ర ప్రభుత్వం వాటాతో నిర్మితమైన డబుల్ బెడ్ రూమ్‌లు బీఆర్ఎస్ అసమర్థత తోనే పనులు నిలిచిపోయాయి అంటూ సతీష్ ఆరోపించారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 27:

- తొమ్మిదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అసమర్థతతో పెండింగ్‌లో పనులు..
- నేతల నిర్లక్ష్య వైఖరితో స్తంభించిన పేదోడి సొంతింటికల..
- కాంగ్రెస్ ప్రభుత్వం అయినా త్వరితగతిన పూర్తి చేయాలని ఆకుల సతీష్ డిమాండ్..
- అబద్ధాల హామీలతో మూడోసారి గెలిచిన ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద అంటూ సతీష్ విమర్శలు..
- ఈ పూర్తికాని డబుల్ ఇండ్ల నిర్మాణం ఆలస్యానికి ఎమ్మెల్యే బాధ్యత వహించాలని డిమాండ్..
- కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం సాకారంతోనే డబుల్ ఇళ్ళు..

అసంపూర్తిగా డబుల్ ఇండ్ల నిర్మాణం..! అసమర్థ నేతల వైఖరికి నిదర్శనం..!

అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆకుల సతీష్ టీమ్..



-2లో

బౌరంపేట్‌లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు..

## కరీంనగర్ పట్టభద్రుల స్థానం నుంచి

# బీఆర్ఎస్ పోటీ డౌటే..!







- స్వతంత్రులకే మద్దతిచ్చే చాన్స్
- కోట్లు కుమ్మరించినా 'నల్లగొండ'లో గెలువలే
- ఇండిపెండెంట్లకు మద్దతివ్వడమే బెస్ట్..?
- కారు పార్టీ లీడర్ల అంతర్మథనం

-2 లో

## వరంగల్ జిల్లాలో చిరుత పులి ..

# పంటపొలాల్లో తిష్ట.!

హైదరాబాద్ పెన్ పవర్:వరంగల్ జిల్లాలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. నల్లబెల్లి ముండలం కొండాపూర్, రుద్రగూడెం గ్రామ శివారులో పులి సంచరిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. స్థానికంగా ఉన్న పంటపొలాల్లో పులి పాదముద్రలను ఆఫీసర్లు గుర్తించారు. పులి సంచారం నేపథ్యంలో. రైతులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు

-2 లో



# అప్పుడు బీఆర్ఎస్..! ఇప్పుడు కాంగ్రెస్..! “దొందూ దొందే”..!









## అబద్దాలు చెప్పి..! మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి..!

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం సాకారం..! రాష్ట్ర ప్రభుత్వం వాటాతో నిర్మాణమై డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థతతోనే పేద ప్రజల సొంతింటి కల కలగానే ఉండి పోయిందని అన్నారు.. కుత్బుల్లాపూర్‌లో నిత్యం ప్రజలకి అబద్ధాలు చెబుతూ, కనీస మౌలిక వసతులు కల్పించకుండా, పేదవాడికి డబుల్ బెడ్ రూములు పూర్తి చేసి ఇప్పించలేని, చేతకాని కుత్బుల్లాపూర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ప్రజలకు అబద్ధాలు చెప్పి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి..! ఈ పూర్తికాని డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణం ఆలస్యానికి బాధ్యత వహించాలని..? ఇప్పటికైనా ప్రజలకి కేసీఆర్ వలె మోసపూరిత మాటలు కాకుండా..! అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పూర్తయ్యే విధంగా పనిచేయాలని ఆకుల సతీష్ విమర్శించారు.. కనీసం ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వ సహకారంతో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు తక్షణమే పూర్తి చేసి, అర్హులైన పేద
ప్రజలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెబుతూ, పనులు చేయలేని, అధికారులను పిలుచుకొని మీటింగ్‌లు పెట్టి హంగామా చేసే అసమర్థ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ఇప్పటికైనా ప్రజలు బుద్ధి చెప్పాలని ఆకులి సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో పీసరి కృష్ణారెడ్డి, చందు, ఈశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, పాండు, రాజు, రోజా తదితరులు పాల్గొన్నారు

- మొదటి పేజీ తరువాయి

డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు పూర్తి చేయడంలో, బీఆర్ఎస్ నేతల మాటలే కానీ..! చేతల్లో లేదని ఆకుల సతీష్ విమర్శించారు.. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ..! మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను కూడా పూర్తి చేయించలేని అసమర్థ నేతల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు..! నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ ఎంఎల్ఏ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఇద్దరు నేతల అసమర్థతకు ఇదో నిదర్శనంగా కనిపిస్తున్నాయని ఆకుల సతీష్ ఆరోపించారు.. పూర్తిగాని డబుల్ బెడ్‌రూమ్ లను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. బౌరంపేట్‌లో 1640 ఫ్లాట్‌లు 120 కోట్ల వ్యయంతో..! గాగిల్లాపూర్‌లో ఫస్ట్ ఫేజ్‌లో 560 ఫ్లాట్‌లు, సెకండ్ ఫేజ్‌లో 640 ఫ్లాట్‌లు, 90 కోట్ల వ్యయంతో..! దుండిగల్‌లో ఫేజ్-2లో 864 ఫ్లాట్‌లు 64 కోట్ల వ్యయంతో, 2019 సంవత్సరంలో ప్రారంభించినప్పటికి..! 50 శాతం పనులు పూర్తి చేసినా..! రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నిర్లక్ష్యం అసమర్థ వైఖరితోనే నిధులు మంజూరు చేసుకోలేక పోయారని సతీష్ విమర్శించారు..




ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయలేకపోవడం వల్ల అర్హులైన పేదలు అవకాశాన్ని కోల్పోయారని అన్నారు..





# ఈ నెల 29 వరకు శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత

## ముగిసిన మండల దీక్షల సీజన్

## నిన్న మండల పూజ అనంతరం ఆలయం మూసివేత


## ఈ నెల 30న తిరిగి తెరుస్తామన్న ఆలయ వర్గాలు

## జనవరి 14న మకర విళక్కు



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శబరిమల అయ్యప్ప ఆలయంలో మండల దీక్షల సీజన్ ముగిసింది. నిన్న మధ్యాహ్నం మండల పూజ అనంతరం ఆలయం మూసివేశారు. ఈ నెల 29 వరకు ఆలయం మూసి ఉంచుతామని, తిరిగి మకర విళక్కు సీజన్ కోసం డిసెంబరు 30న సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తామని దేవస్థానం వర్గాలు వెల్లడించాయి. జనవరి 14న మకర విళక్కు పర్వదినం సందర్భంగా లక్షలాదిగా అయ్యప్ప భక్తులు శబరిమలకు తరలివస్తారు. కాగా, ఈ ఏడాది అయ్యప్పస్వామిని 32,39,756 మంది దర్శించుకున్నారు. గతేడాది 28,42,447 మంది స్వామివారి దర్శనం చేసుకున్నారు.


# డబుల్ కా మీఠా.. 2 లక్షల మంది ఫేవరేట్ ఫుడ్.. స్విగ్గీలో హైదరాబాద్ టాప్




**హైదరాబాద్ పెన్ పవర్:** 2024 సంవత్సరం ముగియబోతుంది...కొత్త సంవత్సరం 2025 లోకి అడుగుపెట్టబోతున్నాం.. ఇక ఈ ఏడాదిలో ముఖ్యమైన సంఘటనలు ఏంటి..ఎవరు ఏం చేశారో తెలుసుకోవడానికి ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. అయితే డబుల్ కా మీఠాను స్విగ్గీలో హైదరాబాద్ వాసులు అత్యధికంగా బుక్ చేసుకున్నారని వెల్లడించింది. స్విగ్గీలో 2 లక్షలకు పైగా డబుల్ కా మీఠా ఆర్డర్లతో హైదరాబాద్ రికార్డ్ సృష్టించిందని తెలిపింది. 2024 లో స్విగ్గీలో హైదరాబాద్ వాసుల నుంచి రూ. 2.01 లక్షల ఆర్డర్‌లు వచ్చాయంట. కొత్త పాక వంటకాలు.. చాక్లెట్‌లు పెరిగినప్పటికీ, పండుగ సీజన్‌లో హైదరాబాద్‌లో నెయ్యి మైసూర్ పాక్, డబుల్ కా మీఠా, కాజా, పూర్ణం బూరెలు, చూర్ణం, బూందీ లడూ, నేరేడు కేక్ వంటి డెజర్ట్‌లతో సాంప్రదాయ రుచులపై ఇంట్రెస్ట్ చూపిస్తున్నట్లు తెలిపింది. 2024 లో మదర్స్ డే రోజున హైదరాబాద్ లో నిమిషానికి సగటున సగటున ఐదు కేక్‌లు 8,050 కేక్‌లను ఆర్డర్ చేశారంట. అలాగే దీపావళి వేడుకలకు స్వీట్స్ వినియోగం భారీగా పెరిగిందంట. ఓ కస్టమర్ కాజు కట్లీపై రూ. 35,500 విపరీతంగా ఖర్చు చేశాడని స్విగ్గీ తెలిపింది. మరొక కస్టమర్ స్వచ్ఛమైన నెయ్యి మోతీచూర్ లడ్డూను 40 బాక్స్ లపై రూ. 31,460 ఖర్చు చేశాడని వెల్లడించింది.

## భూపాలపల్లి వెళితే తప్పక చూడాల్సిన టూరిజం పాయింట్..

# ఆకట్టుకునే ముత్యపు ధార వాటర్ ఫాల్స్..



**హైదరాబాద్ పెన్ పవర్:** మనసును కట్టిపడేసే ప్రకృతి అందాలు అడవితల్లి ఒడిలో దాగిన ముత్యపు జలపాతం సొంతం. చెక్కినట్టుండే కొండలు, 700 అడుగుల ఎత్తు నుంచి పడే నీటిధార చూస్తుంటే మనసు పులకరించిపోతుంది. ముత్యపు జలపాతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. దట్టమైన అడవి మధ్యలో ఉన్న ఈ ప్రాంతానికి చేరుకోవడం ఓ అడ్వెంచర్.

జలపాతం 700 అడుగుల ఎత్తుంటుంది. పై నుంచి పడే తుంపర్ల కింద కాసేపు నిల్చుంటే అలసట చిటికెలో మాయమైపోతుంది. ఇక్కడి ప్రకృతి అందాలను చూస్తుంటే మనసు తేలికవుతుంది. ప్రకృతికి పచ్చని చీర కట్టినట్లుండే చెట్ల నుంచి వీచే స్వచ్ఛమైన గాలి తాకగానే స్వర్గంలో విహరిస్తున్నట్లే ఉంటుంది. తెలంగాణ, చత్తీస్ గఢ్ సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతంలోని ఎత్తైన గుట్టలు, ప్రకృతి సౌందర్యం పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి.

నాలుగు నెలల క్రితం వరకూ బయటి ప్రపంచానికి ఈ జలపాతం గురించి పెద్దగా తెలియదు. ఈ ప్రాంతం చుట్టుపక్కల ఊళ్ల ప్రజలకు మాత్రమే తెలుసు. ప్రస్తుతం దీని గురించి తెలిసి దూర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నారు. ఈ జలపాతం గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇక్కడ ఆది మానవులు నివసించేవాళ్లని కొందరంటారు.

దీనికి 200 మీటర్ల దూరంలో ఉన్న కాలువ దగ్గర వాళ్లు జీవనం సాగించేవాళ్లట. ఇక్కడ రాతి ఆయుధాలు కూడా దొరికినట్లు చెబుతారు. మరికొందరేమో ఇక్కడ గతంలో మునులు తపస్సు చేసేవాళ్లంటారు. ముత్యపు జలపాతాన్ని గద్దలసరి. జలపాతం అని కూడా అంటారు. గద్దలు ఎగిరేంత ఎత్తు నుంచి నీళ్లు పడతాయిని స్థానికులు ఆ పేరుతో పిలుస్తారు.

రూటే.. సెపరేటు ఈ జలపాతానికి వెళ్లాలంటే చిన్నపాటి అడ్వెంచర్ తప్పదు ఎందుకంటే ఈ ప్రాంతానికి కార్లు, బస్సుల్లో వెళ్లలేం. వీరభద్రవరం నుంచి జలపాతానికి వెళ్లే దారి ఇరుకుగా ఉంటుంది. రోడ్డు పొడవునా రాళ్లు. గుంతలే కనిపిస్తాయి. ట్రాక్టర్లు, బైక్లపై మాత్రమే వెళ్లాలి. అదికూడా జలపాతం వరకు వెళ్లలేం. ఒక కిలోమీటర్ వరకూ కాలినడకన వెళ్లాలి.

అక్కడి నుంచి నీళ్లలో నడవాలి. నీళ్లలోని రాళ్లపై అడుగులు వేస్తూ 250 మీటర్లు నడిస్తే ముత్యపు జలపాతాన్ని చేరుకోవచ్చు. జలపాతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే స్థానికులకు ఉపాధి దొరుకుతుంది. పర్యాటక శాఖ చొరవ తీసుకుని రోడ్డు నిర్మించి వసతులు కల్పించాలని ఇక్కడి వాళ్ళు కోరుకుంటున్నారు.

# గ్రేట్ విజనరీ : మన్మోహన్ 23.. మోదీ జీరో.. ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో తేడా ఇదే




**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై కాంగ్రెస్ మండిపడుతోంది..దేశానికి ఎంతో చేశాం..దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని చెబుతున్న ప్రధాని మోదీ.. గత పదేళ్లలో ప్రభుత్వ ఆస్తులను అమ్మడం తప్పా చేసేందేమి లేదని తీవ్రంగా విమర్శిస్తోంది. మోదీ పదేళ్ల పాలనలో జరిగిన పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ ప్రైవేటీకరణ గురించి ధ్వజమెత్తింది.

గత 70 ఏళ్లలో 11 మంది ప్రధానులు 188 పీఎస్ యూలను సృష్టిస్తే.. ప్రధానమోదీ పదేళల్లో ఒక్క పీఎస్ యూని కూడా ఏర్పాటు చేయకపోగా.. 23 పీఎస్ యూలను ప్రైవేటీకరణ చేశారని మండిపడింది.

70యేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అత్యధికంగా పీఎస్ యూలు సృష్టించబడ్డాయి.. భారతదేశంలో పీఎస్ యూలను సృష్టించిన చరిత్ర కాంగ్రెస్ ది..ఏడు దశాబ్దాల్లో 188 పీఎస్ యూలను సృష్టించారు.. నాటి ప్రధానులు చేపట్టిన పీఎస్ యూలు దేశాభివృద్దికి బాటలు వేశాయని.. ప్రభుత్వ రంగ సంస్థలను ఆస్తులను పెంచాయని కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేసింది..ఈ విషయాన్ని %చీ×ు×% అయోగ్ లెక్కలే చెబుతున్నాయని నొక్కి చెప్పింది. తండ్రి ఇచ్చిన ఆస్తులను కొడుకు తెగనమ్మి.. తర్వాత తండ్రినే నిందిస్తాడు.. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీరు అలాగే ఉంది.. గత 70యేళ్ల కాంగ్రెస్ ఏమీ చేయలేదుగానీ.. బీజేపీ చేసింది మాత్రం ఇది అని.. పీఎస్ యూ ప్రైవేటీకరణ లెక్కలు చెబుతూ కాంగ్రెస్ సెటైర్లు వేస్తోంది. NITI అయోగ్ లెక్కల ప్రకారం.. కాంగ్రెస్ హయాంలో మాత్రమే పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్(PSU) సృష్టి జరిగింది. మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయాంలో 33, ఇందిరాగాంధీ హయాంలో అత్యధికంగా 66, మన్మోహన్ సింగ్ హయాంలో 23 ఆ తర్వాత రాజీవ్ గాంధీ 16, పీవీ నరసింహారావు హయాంలో 14 PSU లను సృష్టించారు.

లాల్ బహదూర్ శాస్త్రి -5, ఐకే గుజ్రాల్ 1, దేవెగౌడ్ 3, మొరార్జీదేశాయ్ 9 PSU లతో పబ్లిక్ సెక్టార్ ను బలోపేతం చేశారు. గత ప్రధానులు ఎవరూ ప్రైవేటీకరణ జోలికి వెళ్లలేదు. బీజేపీ ప్రధాని వాజ్ పేయీ హయాంలో కూడా 17 PSU లతో పబ్లిక్ సెక్టార్ ను డెవలప్ చేశారు. అయితే వాజ్ పేయి ప్రైవేటీకరణను కూడా ప్రోత్సహించారు.. 7 కంపెనీలను ప్రైవేట్ పరం చేశారని కాంగ్రెస్ స్పష్టం చేసింది.

మన విశ్వగురు ప్రధాని మోదీ మాత్రం కేవలం ఎనిమిదేళ్లలో PSU లను ఒక్కటికూడా సృష్టించలేకపోయారని విమర్శించారు. నిజంగానే ప్రధాని మోదీ దేశానికి చాలా చేశారు.. మేం 70 యేళ్లలో పూర్తి చేసిన వాటిని.. కేవలం 8సంవత్సరాల్లో అమ్మి పెట్టారని కాంగ్రెస్ నతేలు సెటైర్లు వేస్తున్నారు.

కరోనా సమయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజలను ఆదుకుంది.. ఏ ఒక్క పౌరుడు కూడా ఆకలితో ఉండకుండా కాపాడుకుంది అని ప్రధాని మోదీ చెపుతున్నారు..నిజానికి మహమ్మారి సమయంలో ప్రజలు ఆకలితో అలమటించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.చేదు నిజం ఏంటంటే..గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ర్యాంకింగ్ లో భారత్ 101 స్థానంలో ఉంది.. ఇది బంగ్లాదేశ్, పాకిస్తాన్ ల కంటే చాలా వెనకబడి ఉన్నామని కాంగ్రెస్ స్పష్టం చేసింది.

## కలికాలం : 19 ఏళ్ల అమ్మాయి.. 16 పిల్లోడిపై లైంగిక దాడి




**హైదరాబాద్ పెన్ పవర్:**రాను రాను మనిషిలో విచ్చలవిడితనం, పైశాచికత్వం పెరుగుతోం దనటానికి కేరళలో జరిగిన ఈ సంఘటనే నిదర్శనం. కేరళలోని వల్లికున్నంలో చోటు చేసుకున్న ఈ ఘటన యువతలో పెరుగుతున్న విపరీత ధోరణికి ఉదాహరణగా చెప్పొచ్చు. 19 ఏళ్ళ అమ్మాయి 16ఏళ్ళ పిల్లోడిపై లైంగిక దాడికి పాల్పడ్డ ఈ ఘటన ఆందోళన కలిగించే విధంగా ఉంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. కేరళలోని వల్లికున్నంలో ఓ 19ఏళ్ళ అమ్మాయి 16ఏళ్ళ అబ్బాయిపై లైంగిక దాడికి పాల్పడింది. వీరిద్దరూ బంధువులే కావడం గమనార్హం. అమ్మాయి చవర శంకరమంగళం కుంబాలకు చెందినదని కాగా.. అక్కడ వేరే అబ్బాయితో ప్రేమ వ్యవహారం నడుపుతున్నట్లు గుర్తించిన అమ్మాయి తల్లిదండ్రులు ఆమెను బంధువులైన బాధితుడి ఇంట్లో ఉంచారు. ఆ సమయంలో బాధితుడితో సంబంధం పెంచుకుంది నిందితురాలు. బాధితుడితో సంబంధం పెంచుకున్న అమ్మాయి.. ఇంట్లో వాళ్ళను ఒప్పించి అతడిని తరచూ బయటకు తీసుకెళ్లేదని.. మైసూరు, పాలకాడ్, పళని, మలప్పురం వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులకు తెలిపాడు నిందితుడు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

## కవిత పాల్గొన్న కార్యక్రమంలో 'సీతక్క' అంటూ ప్రసంగం ప్రారంభించిన సిక్కు నేత.



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్న ఓ కార్యక్రమంలో 'సీతక్క' పేరు వినిపించింది. ఓ బీసీ సంఘం నేత 'సీతక్క' పేరు పలకడంతో కవిత నవ్వేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఎమ్మెల్సీ కవిత బంజారాహిల్స్‌లోని తన నివాసంలో నేడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 40 బీసీ సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఒక్కో నేత మాట్లాడుతున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఓ సిక్కు సంఘం నేత కూడా మాట్లాడారు. "సభ ఏర్పాటు చేసిన మా సీతక్కకు నమస్కారం" అంటూ ఆ సిక్కు సంఘం నేత ఒకింత తడబాటుకు గురయ్యారు. దీంతో కవిత సహా కార్యక్రమంలోని వారంతా నవ్వేశారు. ఆ వెంటనే పొరపాటును సరిదిద్దుకున్నారు. "సారీ కవితక్క" అంటూ తిరిగి ప్రసంగం కొనసాగించారు.

# గుండె శస్త్రచికిత్స తర్వాత మన్మోహన్ సింగ్ మాట్లాడిన తొలి మాట ఇదే!

- 2009లో కరోనరీ బైపాస్ సర్జరీ చేయించుకున్న మన్మోహన్ సింగ్
- దాదాపు 11 గంటలపాటు కొనసాగిన గుండె శస్త్రచికిత్స
- 'బ్రీత్ పైప్' తొలగించిన వెంటనే దేశం ఎలా ఉందని అడిగిన మాజీ ప్రధాని
- ఆ వెంటనే కశ్మీర్ ఎలా ఉందని ప్రశ్నించిన వైనం
- ఆసక్తికర విషయాలు వెల్లడించిన ఢిల్లీ ఎయిమ్స్ సీనియర్ కార్డియాక్ సర్జన్ రమాకాంత్



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ ఆర్థిక వ్యవస్థ సంస్కర్త, వరుసగా రెండు పర్యాయాలు దేశానికి ప్రధానిగా విశేష సేవలు అందించిన కాంగ్రెస్ కురువృద్ధుడు మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. దేశం పట్ల ఆయన ఎంత నిబద్ధత, చిత్తశుద్ధితో వ్యవహరించారో తెలియజేసే పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మన్మోహన్ సింగ్ గుండె శస్త్రచికిత్స చేయించుకున్న తర్వాత ఆయన మాట్లాడిన తొలి మాట ఏమిటో ఢిల్లీ ఎయిమ్స్ సీనియర్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండా వెల్లడించారు.

2009లో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో మన్మోహన్ సింగ్ గుండె శస్త్రచికిత్స చేయించుకున్నారని, దాదాపు 11 గంటల సుదీర్ఘ సమయం పాటు కరోనరీ బైపాస్ సర్జరీ జరిగిందని రమాకాంత్ పాండా చెప్పారు. శస్త్రచికిత్స ముగిసిన తర్వాత రాత్రి సమయంలో మొదటి 'బ్రీత్ పైప్'ను తొలగించామని, దీంతో తొలి మాటగా "దేశం ఎలా ఉంది?" అంటూ మన్మోహన్ అడిగారని ఆయన చెప్పారు. ఆ వెంటనే "కశ్మీర్ ఎలా ఉంది?" అని అడిగారని వెల్లడించారు. మొదటి మాట ఆరోగ్యం గురించి కాకుండా దేశం గురించి అడగడం ఆశ్చర్యం కలిగించిందని డాక్టర్ రమాకాంత్ పాండా అన్నారు. శస్త్రచికిత్స గురించి ఏమీ అడగలేదేంటని తాను ప్రశ్నించగా... "మీరు మంచిగా పనిచేస్తారని నాకు తెలుసు. నేను శస్త్రచికిత్స గురించి ఆందోళన చెందడం లేదు. నా దేశం గురించి ఎక్కువ ఆందోళన పడుతున్నాను" అంటూ మన్మోహన్ సింగ్ సమాధానం ఇచ్చారని డాక్టర్ గుర్తుచేసుకున్నారు.

మాజీ ప్రధాని గొప్ప మానవతావాది అని, వినమ్రమైన వ్యక్తి అని, గొప్ప దేశభక్తుడు అని డాక్టర్ రమాకాంత్ కొనియాడారు. ఒక వైద్యుడి కోణంలో చూస్తే ఆదర్శవంతమైన పేషింట్ అని తాను చెబుతానని చెప్పారు. ఇటువంటి శస్త్రచికిత్సల అనంతరం రోగులు సాధారణంగా ఛాతీ నొప్పి గురించి ఫిర్యాదులు చేస్తుంటారని, కానీ మన్మోహన్ సింగ్ దేని గురించీ అడగలేదని చెప్పారు.

ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని పేర్కొన్నారు. ఒక బలమైన మనిషికి ఇదే సంకేతమని డాక్టర్ రమాకాంత్ అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ హాస్పిటల్‌కు వచ్చిన ప్రతిసారీ స్వాగతం పలికేందుకు తాము గేటు వద్దకు వెళ్లే వాళ్లమని, అలా చేయకూడదంటూ తమకు చెబుతుండేవారని ప్రస్తావించారు. ఏదైనా చేస్తానని చెబితే ఆయన తప్పకుండా చేస్తారని, మనసు మార్చుకోరని పేర్కొన్నారు.

# డెడ్ బాడీ పార్శిల్ డెలివరీ మిస్టరీ వీడింది.. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను మించి ట్విస్టులు..

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటీవల అందరిని షాక్ కి గురి చేసిన డెడ్ బాడీ పార్శిల్ డెలివరీ ఘటన మిస్టరీ వీడింది. ఈ కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు కేసు మిస్టరీని ఛేదించారు. ఆస్తి కోసమే ఈ హత్య చేసినట్లు తేల్చారు పోలీసులు. ఆస్తి కోసం వదినను భయపెట్టేందుకు ఆమె మరిది ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తేల్చారు పోలీసులు. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తలపించిన ఈ ఘటనలో ముగ్గురిని నిందితులుగా పేర్కొన్నారు పోలీసులు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. రంగరాజు అనే వ్యక్తికి ముగ్గురు కుమార్తెలు కాగా.. వారిలో తులసి ఇంటికి ఈ డెడ్ బాడీ పార్శిల్ డెలివరీ అయ్యింది. ఆమె చెల్లెలు రేవతి భర్త శ్రీధర్ వర్మ తన ప్రియురాలు సుష్మ, భార్యతో కలిసి పర్లయ్య అనే వ్యక్తిని నైలాన్ తాడుతో చంపేసి.. శవాన్ని తులసి ఇంటికి పంపినట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు. ఇందులో శ్రీధర్ వర్మ భార్య తులసి, ప్రియురాలు సుష్మతో పాటు



మరో పెళ్లి కూడా చేసుకున్నాడు. సుష్మకు కూడా మూడు పెళ్లిళ్లు జరగడం ఇక్కడ మరో ట్విస్ట్. ఇదిలా ఉండగా.. ఈ కేసుతో సంబంధం లేని పర్లయ్య అనే అమాయకుడిని ఎందుకు చంపారన్నది మిస్టరీగా మారింది. పర్లయ్యను శ్రీధర్ వర్మ, రేవతి, సుష్మ కలిసి హత్య చేసి శవాన్ని తులసి ఇంటికి పంపారు. తండ్రి రంగరాజు ఆస్తిలో వాటా కోసం తులసి రాకుండా భయపెట్టేందుకే ఈ పని చేసినట్లు వారు దర్యాప్తులో నిందితులు అంగీకరించినట్లు తెలిపారు పోలీసులు. మొత్తానికి శవాన్ని పార్శిల్ లో పంపి బయపెట్టాలని చూసినప్పటికీ తులసి భయపడకుండా పోలీసులను ఆశ్రయించటం.. ఈ కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు 100 మంది పోలీసుల బృందంతో వేగంగా దర్యాప్తు చేయడంతో నిందితుల ప్లాన్ ఫెయిల్ అయ్యింది.

# మన్మోహన్ సింగ్ కన్నుమూసింది ఈ ప్రమాదకర అనారోగ్య సమస్యతోనే

- శ్వాసకోశ వ్యాధితో బాధపడిన మన్మోహన్ సింగ్
- ఈ మధ్యకాలంలో పలు హాస్పిటల్స్‌ను సందర్శించి చెకప్‌లు చేయించుకున్న మాజీ ప్రధాని
- గురువారం కూడా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది
- అకస్మాత్తుగా స్పృహ తప్పడంతో ఎయిమ్స్‌కు తరలించిన కుటుంబ సభ్యులు




హైదరాబాద్ పెన్ పవర్:భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 92 ఏళ్ల వయసులో గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. రాత్రి 9.51 గంటలకు ఆయన తుది శ్వాస విడిచారని ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు ప్రకటించారు. వయో సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం ఇంట్లో ఒక్కసారిగా స్పృహ తప్పారని, రాత్రి 8.06 గంటల సమయంలో కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదని హెల్త్ బులిటెన్‌లో వైద్యులు వివరించారు.అయితే, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పలు వృద్ధాప్య సమస్యలతో పాటు ప్రమాదకరమైన శ్వాసకోశ వ్యాధితో బాధపడ్డారు. ఈ వ్యాధికి చికిత్స కోసం ఈ మధ్య ఆయన పలు హాస్పిటల్స్‌ను సందర్శించి చెకప్‌లు చేయించుకున్నారు. గురువారం కూడా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురుకావడంతో అత్యంత క్రిటికల్ పరిస్థితిలో ఢిల్లీ ఎయిమ్స్‌లో ఆయనను చేర్పించారు. వైద్యులు ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స అందించినప్పటికీ ప్రాణాలు దక్కలేదు. కాగా, శ్వాసకోశ వ్యాధి ఊపిరితిత్తులతో పాటు శ్వాస వ్యవస్థలో ఇతర భాగాలపై తీవ్రమైన దుష్ప్రభావం చూపుతుంది. ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుంది. వాయు కాలుష్యం, ధూమపానం, ఇన్ఫెక్షన్లు ఈ వ్యాధికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

## ప్రధానిగా మన్మోహన్ ఎంపిక.. ఆ రోజు సోనియా నివాసంలో ఏం జరిగిందంటే..!



హైదరాబాద్ పెన్ పవర్:మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం నాటకీయంగా జరిగింది. కేంద్ర ఆర్థిక మంత్రిగా సేవలందించిన మన్మోహన్ ను దేశ ప్రధానిగా ఎంపిక చేయడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రధాని సీటును చేపట్టే అవకాశాన్ని సోనియా వదులుకుంటారని, మన్మోహన్ ను ఆ సీట్లో కూర్చోబెడతారని ఎవరూ ఊహించలేదని కేంద్ర మాజీ మంత్రి నట్వర్ సింగ్ ఓ సందర్భంలో వెల్లడించారు.2004 లోక్ సభ ఎన్నికల్లో యూపీఏ కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకోవడం, ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం రావడం కూడా కొంత ఆశ్చర్యకరమైన విషయమేనని చెప్పారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో వాజ్ పేయీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి విజయం సాధిస్తుందని ప్రచారం జరిగింది. ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికి భారీ మెజారిటీ వస్తుందని అంచనా వేశాయి. ఆ పరిస్థితుల్లో యూపీఏ విజయం సాధించడమే అనూహ్యమని అనుకుంటే.. ప్రధాని పదవికి మన్మోహన్ ఎంపిక మరింత అనూహ్యమని నట్వర్ సింగ్ చెప్పారు.

**ప్రధాని పదవిని సోనియా చేపట్ట వద్దన్న రాహుల్..**

ఎన్నికల ఫలితాల తర్వాత అప్పటి కాంగ్రెస్ పార్టీ చీఫ్ సోనియా గాంధీ నివాసంలో ప్రధాని ఎంపికపై చర్చ జరిగింది. యూపీఏ చైర్ పర్సన్ గా, కాంగ్రెస్ చీఫ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సోనియా గాంధీ ప్రధాని పదవి చేపడతారని అప్పటికే బయట ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై బీజేపీ నేతలు తీవ్ర వ్యాఖ్యలు, ఛాలెంజ్ లు చేస్తున్నారు. సోనియా గాంధీ ప్రధాని పదవి చేపడితే తాను శిరోముండనం చేయించుకుంటానని బీజేపీ నేత సుష్మా స్వరాజ్ ప్రకటించారు. ఉమాభారతి కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటలీలో జన్మించిన సోనియా ఇండియాకు ప్రధాని కావడానికి వీల్లేదంటూ ప్రతిపక్షాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలపై సోనియా కుటుంబంలో చర్చ జరిగిందని, తల్లి ప్రధాని పదవి చేపట్టడంపై రాహుల్ గాంధీ కూడా అభ్యంతరం వ్యక్తం చేశాడని నట్వర్ సింగ్ చెప్పారు.తండ్రి రాజీవ్ గాంధీ, నానమ్మ ఇందిరా గాంధీ హత్యల విషయం గుర్తుచేసుకుంటూ రాహుల్ ఆందోళన చెందారని, అందుకే ప్రధాని పదవి చేపట్టవద్దని తల్లిని కోరారని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రధాని పదవికి పార్టీలో నమ్మకమైన నేత, ప్రజల్లో గౌరవం ఉన్న వ్యక్తి కోసం సోనియా ఆలోచన చేశారని తెలిపారు. చివరకు అప్పటికే ఆర్థిక మంత్రిగా మంచి పేరున్న మన్మోహన్ సింగ్ ను ప్రధాని పదవికి ఎంపిక చేస్తున్నట్లు సోనియా గాంధీ ప్రకటించారని నట్వర్ సింగ్ పేర్కొన్నారు.

## కరీంనగర్ పట్టభద్రుల స్థానం నుంచి బీఆర్ఎస్ పోటీ డౌటే!..

హైదరాబాద్ పెన్ పవర్: త్వరలో జరగబోయే కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పోటీ చేసే అవకాశం లేదని తెలుస్తోంది. వరుస పరాభవాలతో పరేషాన్ లో ఉన్న గులాబీ పార్టీ ఈ సారికి ఎవరైనా ఇండిపెండెంట్ కు మద్దతు ఇవ్వాలనే యోచనలో ఉన్నట్టు సమాచారం. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడిన సమయంలో వెన్నంటి ఉన్న జిల్లాలను ఈ సారి విస్మరిస్తుండటం గమనార్హం. ఇటీవల జరిగిన నల్లగొండ%-%ఖమ్మం %-%వరంగల్ పట్టభద్రుల స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగి ఏనుగుల రాకేశ్ రెడ్డిని బరిలోకి దించింది. ఈ సందర్భంగా భారీగా డబ్బులు ఖర్చు చేసింది. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బరిలో నిలిచారు. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న బరిలోకి దిగారు. తీన్మార్ మల్లన్నపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయిలో ప్రచారం చేయించారు. అయినా తీన్మార్ మల్లన్నకే ఓటర్లు పట్టం కట్టారు.

ఇదిలా ఉండగా గతంలో జరిగిన కరీంనగర్%-%నిజామాబాద్%-%ఆదిలాబాద్%-%మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గ్రూప్ %-%1 ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ ను బీఆర్ఎస్ రంగంలోకి దించింది. కాంగ్రెస్ తరపున జీవన్ రెడ్డి బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో పట్టభద్రులు ప్రశ్నించే గొంతుక నినాదంతో బరిలోకి దిగిన జీవన్ రెడ్డినే గెలిపించారు. ఈ అనుభవాలన్నీ లెక్కలు వేసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేయకుండా ఉండటమే మంచిదనే అభిప్రాయానికి వచ్చిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అభ్యర్థి ఎవరనే చర్చకూడా సాగడం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచినందున ఇక్కడ పోటీ చేయకుండా ఉంటే బాగుండదనే మరో చర్చకూడా నడుస్తోందని సమాచారం. ఏది ఏమైనా స్వతంత్రులకే మద్దతిచ్చేందుకే పార్టీ నాయకత్వం మొగ్గు చూపుతోందని తెలుస్తోంది.

## వరంగల్ జిల్లాలో చిరుత పులి .. పంటపొలాల్లో తిష్ట.!

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ పెన్ పవర్:రుద్రగూడెం పరిసర ప్రాంతాల్లో ఇవాళ చిరుతపులి సంచరిస్తుండ న్న ప్రచారంలో కూలీ పనులకు వెళ్లిన వాడు భయంతో ఇంటి బాట పట్టారు. రైతులు వ్యవ సాయ పంట భూముల్లో ఒకేచోటకి చేరుకొని పులి అడుగులపై చర్చించుకుంటూ భయందోళన చెందుతున్నారు.

ఇటీవల తాడ్వాయి అడవుల్లో సంచరించిన పెద్దపులి మళ్లీ జాడ లేకుండా పోవడం అనుమానాలకుతావిస్తోంది. 10 రోజులుగా వైల్డ్ లైఫ్ అధికా రులు పులి పాదముద్రలను గుర్తించగా, గత శనివారం బర్లాల అటవీ ప్రాంతం మీదుగా లింగాల అడవుల్లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. అప్పటినుంచి కదలికలు కానరాకపోవడంతో పెద్దపులి క్షేమమేనా? వేటగాళ్లతో ప్రమాదం పొంచి ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## మన్మోహన్ సింగ్ కు మంత్రి సీతక్క నివాళులు

హైదరాబాద్ పెన్ పవర్:ఆర్థిక సంస్కరణల రూపకర్త, పూర్వ ప్రధాని మన్మోహన్ సింగ్ కు మంత్రి సీతక్క కి నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నిర్మల్ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు, కాంగ్రెస్ మీడియా ఒ కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మో హన్ రెడ్డి, ఇందిరా శోభన్, ఇతర నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు..



## డిసెంబర్ 31, ఒకటి తేదీలలో నగరంలో ఫౌండర్స్ ఫెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**యువత, విద్యార్థులలో స్ఫూర్తి నింపుతూ నూతన ఏడాదిని సరికొత్తగా ఆహ్వానం పలికేందుకు ఈనెల 31, జనవరి 1వ తేదీలలో నగరంలో ఫౌండర్స్ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వికాస్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో అడ్వెంచర్ సంస్థ ఆధ్వర్యంలో నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించనున్న ఫెస్ట్ కు సంబంధించిన పోస్టర్ ను సానియా, ఇస్మాయిల్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలతో పరిశ్రమలు స్థాపించిన యువ పారిశ్రామికవేత్తలు వారి పరిశోధనలు, సంస్థలు స్థాపించే సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులు ప్రభుత్వ తోడ్పాటు వంటి విషయాలను యువతకు వివరిస్తారని తెలిపారు. సుమారు 1000 మంది యువ సంస్థల యజమానులు పాల్గొనే ఈ ఫెస్ట్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని చెప్పారు. పాత ఏడాదికి వీడుకోలు పలుకుతూ నూతన ఏడాదికి ఆహ్వానం పలికే వేడుకలు ఆలోచించేదిగా ఉండడం లేదని వాటికి భిన్నంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## తునిలో వైకాపా పోరుబాట

**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో,కాకినాడ జిల్లా తునిలో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ కరెంటు చార్జీల బాదుడు పై వైయస్సార్సీపీ పోరుబాట కార్యక్రమం తుని పట్టణంలో జరిగింది. స్థానిక శ్రీ రామా థియేటర్ వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసినివాళులు అర్పించారు.అనంతరం పట్టణ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. గొల్లప్పారావు సెంటర్,వీరవరపుపేట మీదుగా ఎలక్ట్రికల్ ఏడిఈ ఆఫీసుకు చేరుకున్నారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంటు వారికి పెరిగిన చార్జీలపై వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా మాజీ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత హామీలు తెచ్చి ఇప్పుడు ప్రజలపై విద్యుత్ బారాన్ని మోపడం సరికాదన్నారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

## మెట్ పల్లి అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ...

**అంబరాన్నంటిన మహా పడిపూజ వేడుకలు...**



**హైదరాబాద్ పెన్ పవర్:**మెట్ పల్లి పట్టణంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు.. ఈ మహా పడిపూజ కార్యక్రమం గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల వైదిక నిర్వహణలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ శాశ్వత గౌరవాధ్యక్షులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కమిటీ చైర్మన్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు పాల్గొన్నారు. అయ్యప్ప మహా పడిపూజలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని అయ్యప్పస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రానవేని సుజాత సత్యనారాయణ ,మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ,టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, అయ్యప్ప దీక్ష స్వాములు, భక్తులు మహిళలు ,చిన్నారులు ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్ పెన్ పవర్::** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు..

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా పట్టణంలోని నంది విగ్రహం వద్ద శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ ని,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందన్నారు.ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాద రహితుడగా పేరు పొందారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా సోనియా గాంధీ, అప్పటి పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యం లోనే సాధ్యం కావడం జరిగిందన్నారు.

కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని,సోనియా గాంధీ కి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా విప్ తెలిపారు..వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

**హైదరాబాద్ పెన్ పవర్:**,మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం ఆని జగిత్యాలమున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి –లక్ష్మణ్ కొనియాడారు..దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి పట్ల జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ విచారణ వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు.శుక్రవారం ఈ సంధర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ ప్రధామంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రిగా, ఆధునిక మరియు ప్రగతిశీల భారత్‌కు పునాది వేసిన మైలురాయి లాంటి ఎల్‌పీజీ, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్, సంస్కరణలను ఆయన ప్రవేశ పెట్టారన్నారు.



పీవీ, మన్మోహన్ ధ్యేయం దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడిందని, స్థిరత్వాన్ని పునరుద్ధరించారన్నారు. వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయిని. యూపీఏ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్.. మహాత్మా గాంధీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ), సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ), విద్యా హక్కు వంటి మైలురాయి కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. ఇది మిలియన్ల మంది జీవితాలను తాకిందన్నారు.

ఆయన మేధస్సు, చిత్తశుద్ధి, ప్రజా సేవ పట్ల అంకితభావం దేశాభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేసిన నాయకుడిగా ఆయనను నిలబెట్టాయిని, మన్మోహన్ సింగ్ పనితనం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని మున్సిపల్ చైర్పర్సన్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, కౌన్సిలర్లు బాలే లత శంకర్,శ్రీలత రామ్మోహన్ రావు ,దాసరి లావణ్య ప్రవీణ్,కూతురు పద్మ శేఖర్,బద్దం లత జగన్,పద్మావతి పవన్, క్యాదాసు నవీన్, నాయకులు వీరబత్తిని శ్రీనివాస్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,రామకృష్ణ రెడ్డి,రంగు మహేష్, చిట్ల మనోహర్, ,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు

**హైదరాబాద్ పెన్ పవర్:** అనారోగ్యంతో న్యూఢిల్లీ ఎయిమ్స్ లో మృతి చెందిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్, ప్రజావాణి అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారుసుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ఏర్పాటుచేసిన సంతాప కార్యక్రమంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి చిన్నారెడ్డి, దివ్య, సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక సంస్కర్త అని దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా తన మెదస్సుతో దేశాన్ని ఆర్థికంగా గట్టెక్కించిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం వంటి గొప్ప కార్యక్రమాలకు




మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారని చిన్నారెడ్డి తెలిపారు. పదేళ్లపాటు దేశ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ చేపట్టిన అనేక సంస్కరణలు భావి తరాలకు స్ఫూర్తి అని చిన్నారెడ్డి అన్నారు.

# ప్రాణం తీసిన రెండు కుటుంబాల భూ వివాదం



**హైదరాబాద్ పెన్ పవర్:**
రెండు కుటుంబాల భూ తగాదాల మధ్య జరిగిన గొడవలు ఒకరి ప్రాణం తీసాయి కాటారం మండల కేంద్రంలోని ఇప్పల గూడెం కుచెందిన డోంగిరి బుచ్చయ్య(55) అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన సోదారి లింగయ్య అనే వ్యక్తి కుటుంబంతో గత కొన్ని ఏండ్లుగా భూవివాదం చెదరేగుతుంది,రెండు కుటుంబాల మధ్య ఉన్న భూ వివాదంతో ఈరోజు ఒకరు ప్రాణాలు కోల్పోగా. మరో మహిళ కు తీవ్ర గాయాలయ్యాయి
సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఇప్పల గూడెం కు చెందిన డోంగిరి బుచ్చయ్య శుక్రవారం ఉదయం వివాదంగా ఉన్న సోదారి లింగయ్య భూమి దగ్గరికి వెళ్లారు. లింగయ్య, భార్య పద్మ , బుచ్చయ్య మొదట ఇద్దరు గొడవ పడ్డారు.దీంతో బుచ్చయ్య ఆవేశం తో లింగయ్య భార్య పద్మను పారతో కొట్టడంతో లింగయ్య భార్య పద్మ తీవ్ర గాయాలపాలయింది. ఈ విషయాన్ని సోదారి లింగయ్య తన కుమారుడు సోదారి పవన్ కు చెప్పారు. తల్లి గాయపడిన విషయా న్ని తెలుసుకున్న పవన్ ఆవేశంతో ఇంటికి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో కాటారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని పశువుల ఆసుపత్రి మందు దొంగిరి బుచ్చయ్య కనబడ్డాడు.వెంటనే పవన్ అక్కడే ఉన్న కర్ర తీసుకుని బుచ్చయ్య తలపై కొట్టగా కింద పడి అక్కడికక్కడే మరణిం చాడు.రెండు కుటుంబాలు సాగు చేసుకుంటున్న భూమికి ఎవరికి భూమిపై తగిన రికార్డులు లేవని, తెలిసింది,గతంలో కుడా ఈ రెండు కుటుంబాలు ఘర్షణ పడగా కేసులు నమోదు చేసినట్లు సీఐ నాగార్జున రావు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక -2024

**పోలీస్ కమిషనర్ డాక్టర్. బి. అనురాధ**




**సిద్దిపేట పెన్ పవర్::** 2024 సంవత్సరంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6233 కేసులు నమోదైనాయి. 2023 సంవత్సరంలో 5931 కేసులు నమోదైనాయి, ఈ సంవత్సరం 5% నేరాలు పెరిగాయి.ఈ సంవత్సరం 25 మర్డర్ కేసులు నమోదైనాయి,2023 సంవత్సరంలో 13 కేసులు నమోదైనాయయని పోలీసు కమిషనర్ డాక్టర్ అనూరాధ వెల్లడించారు.
ఈ సంవత్సరం దొంగతనాల కేసులు 709 కేసులు నమోదైనాయి, దొంగలించబడిన సొత్తు 31,097,968 రికవరీ శాతం 40%,
2023 సంవత్సరంలో 670 కేసులు నమోదైనాయి దొంగలించబడిన సొత్తు 37,385,833 రికవరీ 43% సత్తు రికవరీ చేయడం జరిగింది. ఈ సంవత్సరం కేసుల డిటెక్షన్ పర్సంటేజ్ 60% చేయడం జరిగింది.
ఈ సంవత్సరం 91 పోక్సో కేసులు నమోదైనాయి,2023 సంవత్సరంలో 89 కేసులు నమోదైనాయి,ఈ సంవత్సరం రేప్ కేసులు 75 నమోదైనాయి,2023 సంవత్సరంలో 73 కేసులు నమోదైనాయి, ఈ సంవత్సరం 9 చైన్ స్నాచింగ్ కేసులు నమోదైనాయి, 2023 సంవత్సరంలో 5 కేసులు నమోదైనాయి,ఈ సంవత్సరం 655 రోడ్డు ప్రమాదాలు కేసులు నమోదైనాయి, 283 మంది చనిపోవడం జరిగింది, 561 మంది గాయస్తులైనారు,2023 సంవత్సరంలో 540 కేసులు నమోదైనాయి, 260 చనిపోవడం జరిగింది, 480 మంది గాయస్తులైనారు.
ఈ సంవత్సరం మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 12,681 కేసులు నమోదు చేసి, 45 మందిని జైలు శిక్ష విధించడం జరిగింది.
2023 సంవత్సరంలో 9713 కేసులు నమోదు చేసి, 28 మందిని మందికి జైలు శిక్ష విధించడం జరిగింది.ఈ సంవత్సరం 40 గంజాయి కేసులు నమోదైనాయి,2023 సంవత్సరంలో 14 గంజాయి కేసులు నమోదైనాయి. గంజాయి ఇతర మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్ధాల గురించి గ్రామాలలో పట్టణాలలో 156 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పాన్ షాప్స్, కిరాణా షాప్, టీ కొట్లలో ఇతర అనుమానిత బహిరంగ ప్రదేశాలలో డాగ్స్ స్క్వాడ్ ద్వారా 162 ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.
ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రాజీవ్ రహదారిపై అతి వేగంగా వెళ్లే వాహనాలపై స్పీడ్ లేజర్ గన్ ద్వారా ఈ సంవత్సరం 43,594 కేసులు నమోదు చేసి 45,076,390 జరిమానా విధించడం జరిగింది. 2023 సంవత్సరంలో 86,533 కేసులు నమోదు చేసి 8,95,27,414 జరిమానా విధించడం జరిగింది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసులలో నేరస్థులకు 48% శిక్షలు విధించడం జరిగింది.2023 సంవత్సరంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసులలో నేరస్థులకు 47% శిక్షలు విధించడం జరిగింది.2023 సంవత్సరంలో 11 కేసులు నమోదు చేయడం జరిగింది.
సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 499 గ్రామపంచాయతీలలో 5 మున్సిపాలిటీలలో నేను సైతం, మరియు కమ్యూనిటీ ద్వారా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తుల, సహాయ సహకారాలతో 7245 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, సీసీ కెమెరాలు ద్వారా వివిధ రకాల 58 కేసులను ఛేదించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో 18 సంవత్సరాల లోపు పిల్లలు అఘాయిత్యాలకు గురైతే భరోసా సెంటర్ ద్వారా మహిళలకు మరింత సత్వరమైన సేవలు అందించడం, భరోసా కల్పించడం జరుగుతుంది. స్నేహిత మహిళ సపోర్ట్ సెంటర్ లో మహిళలు ఇంట్లో బయట వేధింపులకు గురిఅయిన భార్య భర్తలకు మరియు కుటుంబ సభ్యులకు 866 కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.
సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో బాలికల మరియు మహిళల రక్షణ గురించి 3 షీటీమ్స్ ద్వారా మహిళల బాలికల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, ఈవిటీజింగ్, సమాజ రుగ్మతల గురించి, ప్రభుత్వ కళాశాలలో మరియు స్కూళ్లలో బస్టాండ్లలో తదితర ప్రాంతాలలో 337 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మహిళ పోలీస్ స్టేషన్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లో 595 దరఖాస్తులు రాగా భార్య భర్తలకు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి 577 దరఖాస్తులను పరిష్కరించడం జరిగింది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో కనువిప్పు కళాబృందం కార్యక్రమము ద్వారా మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, వరకట్నం మరణాలు తదితర సమాజ రుగ్మతల గురించి 174, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పోలీస్ కమిషనరేట్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధించడం జరిగింది. మరియు దానిని పకడ్బందీగా అమలు పరచడం జరుగుతుంది.
సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో, కమిషనర్ కార్యాలయంలో 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయడం జరిగింది. దానిని ప్రతిరోజు మానిటర్ చేయడం జరుగుతు ంది. పోలీస్ అధికారుల సిబ్బంది 1429 మందికి ఆరోగ్య పరిరక్షణ గురించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని సిద్దిపేట మెడికల్ కాలేజ్ డాక్టర్లతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరిరక్షణ గురించి టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. మరియు రెండు సంవత్సరాల పాటు సిద్దిపేట మెడికల్ కాలేజ్ డాక్టర్లు, ప్రొఫెసర్లతో పోలీస్ సిబ్బంది ఆరోగ్యం గురించి పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.

## తెలంగాణ రావడంలో ముఖ్య భూమిక పోషించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ప్రధాని దివంగత నేత దేశ్ కి నేత మన్మోహన్ సింగ్ ఎల్బీనగర్ చౌరస్తాలో కాంగ్రెస్ నేతలు నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ
మాజీ ప్రధాని దివాంగత నేత మన్మోహన్ సింగ్ ఒక మంచి ఆర్థికవేత్త అని మల్రెడ్డి రామిరెడ్డి అన్నారు. తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. ప్రధాని గా ఉన్న సమయంలో ఎన్నో సంస్కరణ తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో మన్మోహన్ సింగ్ నడిపారని ఈ సందర్భంగా మల్రెడ్డి రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పటాన్ చెరు లో మన్మోహన్ సింగ్ కు నివాళులు

**హైదరాబాద్ పెన్ పవర్:**పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ, స్థానిక కౌన్సిలర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మనోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించారు . బీరంగూడ శివాలయం ఎక్స్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరై మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని, దేశ అభివృద్ధిలో ఆయన తీసుకున్న ఆర్థిక సంస్కరణల వల్ల దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందిందన్నారు. మన్మోహన్ సింగ్ పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టారని అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, దేశానికి తీరని లోటు అని తెలిపారు.

## దీప్తి మృతికి నిరసనగా దళిత సంఘాల అందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:**మొన్న దీప్తి ఆత్మహత్యకు కారణం పోలీసులే అని నాచారం దళిత ఐక్య సంఘల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశాయి. నాచారం పోలీసులు డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ దీప్తి ఆత్మహత్య చేసుకుంది అంటే పోలీసుల ఒత్తిడే కారణం అని అన్నారు. దీప్తి కి సంబంధం లేకపోయినా, దీప్తి ద్వార డబ్బులు వసూలు చేయొచ్చు అని ఆమె పై కేసు పిట్టి తరచూ పోలీస్ స్టేషన్ కి పిలిచి ఇబ్బంది పెట్టేవారు. దీప్తి ఐఐసీటీ లో జాబ్ చేస్తుంది అని తెలిసి అక్కడికి కూడా అనిల్ అనే వ్యక్తి వెళ్లి ఇబ్బంది పెట్టడాన్ని సేహించలేక ఆత్మహత్య చేసుకుంది అన్నారు. బుదవారం రాత్రి ఆమె సెల్ఫ్ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న సంగతి వీడియో లో దీప్తి వెల్లడించింది . దీప్తి కుటుంబానికి న్యాయం జేరిగెంత వరకు ఊరుకోము అని తెలిపారు. దీప్తి కుటుంబానికి రెండు కోట్లు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ డిమాండ్ చేశారు...

## ఈ ఫార్ములా కేసు విచారణ వాయిదా

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫార్ములా–ఈ రేసు కేసు విచారణ కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. కేటీఆర్ను అరెస్ట్ చేయెుద్దన్న మధ్యంతర ఉత్తర్వులు మంగళవారం వరకు పొడిగించింది.
మరోవైపు ఏసీబీ ఫార్ములా–ఈ కార్ రేసింగ్ కేసులో కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్టు ఎత్తివేయాలని పిటిషన్ వేసింది. ఏసీబీ పిటిషన్పై కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్ ను కోర్టు ఆదేశించింది.

# మీకు తెలుసా: జపాన్ అమ్మాయిలు అంత అందంగా.. ఆరోగ్యంగా ఎలా ఉంటారు.. వాళ్ల ఫుడ్ సీక్రెట్ ఏంటి?

**హైదరాబాద్ పెన్ పవర్:** జపనీస్ అమ్మాయిలు చూడడానికి బుట్టబొమ్మల్లా కనిపిస్తారు. ఆరోగ్యంగా ఉంటారు కూడా. మిగతా వాళ్లతో పోలిస్తే వాళ్ల ఆయుష్షు కూడా ఎక్కువే అని స్టడీస్ చెస్తున్నాయి. అక్కడి మహిళలను 'మీ అందానికి, ఆరోగ్యానికి సీక్రెట్ ఏంది? అని అడిగితే... వాళ్ళు 'స్పెషల్ ఏం ఉండదు..' అని నార్మల్ గా చెప్తారు. కారణం వాళ్ల లైఫ్ స్టైల్ కొత్తగా మార్చుకున్నది ఏమీ లేదు. ఎన్నో తరాల నుంచి అలవాటుగా వస్తున్నవే వాళ్లు ఫాలో అవుతున్నారు.

జపాన్ దేశం ఎన్నోరకాల సంప్రదాయలకు పెట్టింది పేరు. జపనీస్ కల్చర్ అన్నింటికన్నా తేడాగా ఉంటుంది. రోజులో చేసే ప్రతిపనినీ వాళ్లు ఆనందంగా చేస్తారు. వాళ్ల ఆచారాలన్నీ మనిషి మానసిక, శారీరక ఆరోగ్యానికి మేలు చేసేవిగానే ఉంటాయి. అందుకే అవి వాళ్ల లైఫ్ స్టైల్లో భాగమయ్యాయి. అసలు ఏ కారణాల వల్ల వాళ్లు అందంగా, ఆరోగ్యంగా ఉన్నారో చూద్దాం.




### గ్రీన్ టీ

ఆరోగ్యం బాగుండాలని ఈ మధ్య ప్రతి ఒక్కరు గ్రీన్ టీ ప్రిఫర్ చేస్తున్నారు. దీన్ని చైనాలో ఎనిమిదో శతాబ్దం నుంచే వాడుతున్నారు. అలాగే జపాన్లో కూడా ఈ గ్రీన్ టీ ఎప్పుడో భాగమైంది. దీనివల్ల కూడా వాళ్లకు ఆరోగ్య సమస్యలు తక్కువగా వస్తాయి. ఈ గ్రీన్ టీని చాలా సంప్రదాయాల్లో ట్రీట్ మెంట్ కు వాడేవాళ్లు. మనదేశంలో కూడా దెబ్బలు తగిలినప్పుడు రక్తస్రావం తగ్గేందుకు ఉపయోగించేవాళ్లు. అలాగే జీర్ణశక్తి, గుండె పనితీరును మెరుగుపరుస్తుంది.

### పులిసిన ఫుడ్

జపనీయులు ఎక్కువగా ఫెర్మెంటెడ్ ఫుడ్ (పులియబెట్టిన ఆహారం) తీసుకుంటారు. ఈ ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి సరిపడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ప్రొబయోటిక్స్, విటమిన్-బి అందుతాయి. జపాన్లో ఎక్కువగా సోయాబీన్స్ తోపులియబెట్టిన 'నాలో అనే పదార్థాన్ని ఎక్కువగా తీసుకుంటారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే క్యాన్సర్ కారకాలతో పోరాడే శక్తిని అందిస్తుంది.

### సీ ఫుడ్

సీ ఫుడ్ ఎవరికైనా ఆరోగ్యానికి చాలా మంచిది. ఎందుకంటే అందులో విటమిన్స్. ప్రొటీన్స్, మినరల్స్, ఒమెగా 3 ఫాటీ యాసిడ్స్ అధిక సంఖ్యలో ఉంటాయి. పైగా శాచ్యురేటెడ్ ఫ్యాట్స్ తక్కువగా ఉండటం వల్ల ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాంటి సీ ఫుడ్ జపనీస్ వంటల్లో ఎక్కువగా కనిపిస్తుంది. స్వీడ్ ఫిష్, ఆక్టోపస్, ఈల్, షెల్ ఫిష్, సాల్మన్, ట్యూనా వంటి ఎన్నోరకాలసీ ఫుడ్ వీళ్ల రెగ్యులర్ మీల్స్ ఉంటాయి. అలాగే అన్నంలో ఎక్కువగా గ్రిల్ చేసిన సీ ఫుడ్ ని ఉంటారు.

### తక్కువ మోతాదు

జపాన్ వాళ్ల కల్చర్ భోజనంలో.. 'ఇలిజు- 'సన్నాయ్' లేదా 'షన్ కప్, త్రీసైడ్స్' అనే సూత్రాన్ని పాటిస్తారు. అంటే భోజనంలో వాళ్లు రెగ్యులర్ గా అన్నం లేదా నూడుల్స్ తింటారు. దాంతో పాటు చేపలు, కోడి మాంసం, పంచి మాంసం, గొడ్డు మాంసం, కూరగాయ పచ్చళ్లు, మీసో సూప్ కచ్చితంగా ఏమైనా రెండు పదార్థాలు తీసుకుంటారు. చూడటానికి ఎక్కువ ఐటమ్మ్ని ఉన్నా, వాటిని తక్కువ మోతాదులో తింటారు. ఇలా రకరకాల పంటలను మితంగా తినడం వల్ల.. అన్నిరకాల పోషణాలు శరీరానికి అందుతాయి.

### హడావిడిగా తినరు

ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల జీవితంలో.. ఒక చోట కూర్చుని తినే తీరిక, ఆసక్తి ఎవ్వరికీ ఉండట్లేదు. కానీ జపాన్ వాళ్లు అలా తినడానికి ఇష్టపరరు. భోజనం చేయడాన్ని వాళ్లు చాలా పవిత్రంగా భావిస్తారు. కింద కూర్చుని నిదానంగా, అన్ని రకాల పదార్థాలను ఇష్టంగా ఆస్వాదిస్తారు. దానివల్ల తిన్న ఆహారం ఆరోగ్యంగా ఒంటికి పడుతుంది. టీవీ చూస్తూ తినడం. రెండు ముద్దల్లో భోజనం పూర్తి చేయడం లాంటి పనులు చేయరు వాళ్ళు.

### మార్షల్ ఆర్ట్స్

జపనీయులు కొన్ని శతాబ్దాల నుంచే మార్గల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేస్తున్నారు. పురుషులే కాదు. మహిళలు కూడా మారటీ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేస్తారు. దానివల్ల వాళ్లలో మనోధైర్యం పెరుగుతుంది. దీన్ని వాళ్లు నాలుగు గోడల మధ్య కాకుండా. ప్రకృతి ఒడిలో సాధన చేస్తారు. మార్షల్ ఆర్ట్స్ వల్ల ఎన్నో ఆరోగ్య లాభాలు ఉంటాయి. టోటల్ బాడీ పర్మపుట్ వల్ల కండరాలు బలంగా తయారవుతాయి. అందుకే గుండె సంబంధిత సమస్యలు వీళ్లలో తక్కువగా కనిపిస్తాయి. మార్షల్ ఆర్ట్స్ వల్ల సెల్ఫ్ డిఫెన్స్ తోపాటు వెయిట్ లాస్ కూడా సులభంగా జరుగుతుంది. చాలా మంది జపాన్ అమ్మాయిలు అందుకే స్లిమ్ గా ఉంటారు.

### అందర్నీ కలుపుకుని

అక్కడి వారు పండుగలకో, పబ్బానికో కాకుండా.. బంధువులు, స్నేహితులను రెగ్యులర్ గా కలుస్తారు. ఒక్క రోజు సెలవు దొరికినా, ఫ్యామిలీని తీసుకుని పిక్నిక్ లకు వెళ్తుంటారు. కావాల్సిన వాళ్లను కలుస్తారు. దానివల్ల ఎలాంటి మానసిక ఒత్తిళ్లు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. అన్ని దేశాల్లోకంటే జపాన్ రెస్టారెంట్లలో ధరలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే జనం బయట తినడానికి ఆసక్తి చూపిస్తారు. రోజూ ఇంట్లోనే వండుకుని తిన్నా, వీకెండ్స్ లో మాత్రం ఫ్యామిలీ, ఫ్రెండ్స్ రకరణాల రుచులను రెస్టారెంట్లలో టేస్ట్ చేస్తారు. చాలామంది మహిళలు బ్యాచ్లుగా ఏర్పడి వ్యాయామాలు, వాక్, రన్ మారథాన్లు చేస్తారు. అందుకే వాళ్లలో డిప్రెషన్ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండే వాళ్ల సంఖ్య ఎక్కువ.

# బౌండరీలు దాటేస్తున్న బౌన్సర్లు

**హైదరాబాద్, డిసెంబర్ 27, పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో తరుచూ పబ్బులు, షాపింగ్మాల్స్, ప్రముఖుల పర్యటనల సందర్భంగా టిప్టాప్గా కనిపిస్తూ బౌన్సర్స్ హడావుడి సృష్టిస్తుంటారు. అడ్డొచ్చిన వారందర్నీ ఈడ్చి పారేయడం.. ప్రశ్నిస్తే చితకబాదెయ్యడం.. ఇదీ వ్యక్తిగత భద్రత పేరుతో బౌన్సర్లు చేస్తున్న అరాచకాలు. ఈ నేపథ్యంలో అసలు బౌన్సర్ల నియామకం, బౌన్సర్స్ విధులు ఏమున్నాయన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఎందుకంటే సామాన్య ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, అడ్డుకున్న సమయాల్లో బెదిరించి చితకబాదిన సందర్భాలు చాలా ఉన్నాయి. అచ్చం పోలీసుల్లాగే సఫారీ డ్రెస్సులు వెయ్యడం ఎక్కడ చూసినా హంగామా చెయ్యడం, వీళ్లకు పరిపాటిగా మారింది. తమకు అధికారం ఉందన్నట్టు షాడో పోలీసుల్లాగా వ్యవహరిస్తున్నారు కొందరు బౌన్సర్స్. ంశ్రీబనీ . కొందరు షాడో పోలీసుల తరహాలో ప్రవర్తిస్తూ దాడి చేస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో అధికమయ్యాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నకిలీ ఏజెన్సీలు బౌన్సర్ల పేరుతో రౌడీలు, నేర చరిత్ర ఉన్నవారిని అడ్డగోలుగా నియమించుకుంటున్నాయి. దేహదారుఢ్యం, ఎత్తు ఉంటే చాలన్నట్లు ఎంపిక చేస్తూ జనాలపైకి వదిలేస్తున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్స్ పరిధిలో బౌన్సర్లుగా చలామణి అవుతూ సెటిల్మెంట్లు చేసేవారు వందల సంఖ్యల్లో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. లక్షల్లో ఆదాయం, ఉచిత ఆహారం, వసతి కల్పించడంతో నేరచరిత్ర ఉన్నవారూ దీన్ని ఆసరాగా తీసుకుని.. ఈ వృత్తిని ఎంచుకుంటున్నారు. కొన్ని ఏజెన్సీలకు పోలీసులతో సంబంధాలు కూడా ఉండడం లేదు. పోలీసులకు శ్రమ లేకుండా ప్రముఖులకు భద్రత కల్పిస్తున్నారనే ఉద్దేశంతో చూసీచూడనట్లు

పోలీసులు సైతం వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల హైదరాబాద్లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులో పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ వివాహిత మృతి చెందింది. హీరో అల్లు అర్జున్కు రక్షణగా వచ్చిన బౌన్సర్లు అభిమానులను తోసుకెళ్తూ చేసిన హడావుడి తొక్కిసలాట జరగడానికి ఓ కారణంగా మిగిలింది. తాజాగా మంచు కుటుంబం వివాదం నేపథ్యంలో మోహన్బాబు, విష్ణు, మనోజ్ వర్గాలు పదుల సంఖ్యలో బౌన్సర్లను మోహరించాయి. అయితే వ్యక్తి గత భద్రత కోసం ఇద్దరు ముగ్గురు ఉంటారు. కానీ ఇలా పదుల సంఖ్యలో బౌన్సర్స్ పెట్టుకోవడం వల్ల పోలీసుల విధులకు ఒక్కోసారి ఆటంకం కలుగుతుండటంతో అధికారులు సీరియస్గా ఉన్నట్లు తెలుస్తోంది.. బౌన్సర్లు చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకపోవడం బౌన్సర్స్ పట్ల సామాన్య ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల బౌన్సర్లు రెచ్చిపోతున్నారు. బౌన్సర్ల దాదాగిరితో సామాన్య జనం చాలా ఇబ్బందులు పడ్డ సందర్భాలున్నాయి. బౌన్సర్లు దాడి చేస్తే కేసులు నమోదు చేయొచ్చని పోలీసులు చెబుతున్నారు. బౌన్సర్ పేరుతో భద్రతను వాడడానికి వీల్లేదని వారిని ఎంపిక చేసినవారిని, వారి సేవల్ని పొందుతున్నవారి మీద చర్యలు తీసుకోవచ్చంటున్నారు పోలీసులు. బౌన్సర్స్ యూనిఫామ్

మీద కంపెనీ పేరుతో పాటు ఖూఒఔ లెసైన్సు నంబరు, దాని పక్కన రాష్ట్రం కోడ్ తప్పనిసరిగా ఉండాలని.. ఈ కోడ్ను పసారా వెబ్సైట్లో తనిఖీ చేస్తే సిబ్బంది వివరాలన్నీ వస్తాయని తెలంగాణ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ అసోసియేషన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. కానీ బౌన్సర్లు మాత్రం ప్లైన్ గా ఉన్న సఫారీ డ్రెస్ వేసుకొని ఎక్కడ కూడా యూనిఫామ్ మీద కంపెనీ పేరు కనిపించదని.. ఖూఒఔ లెసైన్సు నంబరు, దాని పక్కన రాష్ట్రం కోడ్ ఎక్కడ కనిపించదన్నారు. ఇలా ఇష్టానుసారంగా బౌన్సర్లు ఎలాంటి కోడ్ లేని సఫారీ డ్రెస్ వేసుకొచ్చి సామాన్య ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నరు. వీరి పైన ఫిర్యాదు చేస్తే తక్షణమే పోలీసులు యాక్షన్ తీసుకుంటారు. కానీ సామాన్య ప్రజలకు బౌన్సర్ల పట్ల ఏమీ తెలియకపోవడంతో ఎవరు ఫిర్యాదు చేయడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొంది.

పసారా చట్టం ప్రకారం ప్రముఖులు అంగరక్షకుల్ని నియమించుకోవచ్చు. బౌన్సర్ల ప్రవర్తనపై స్పష్టమైన నిబంధనలున్నాయి. ఇవేవీ లేకుండా బౌన్సర్ల పేరుతో కొందరు ప్రజల్ని భయపెడుతున్నారు. ఇది సమాజంలో ఇప్పుడు ఓ పెద్ద సమస్యగా మారింది. బౌన్సర్లపై ప్రభుత్వం, పోలీసులు దృష్టిసారించాల్సిన అవసరం ఏర్పడింది. పోలీసులు దృష్టి పెట్టకపోతే మాత్రం ప్రజలు తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఇప్పటికే చాలా

చోట్ల బౌన్సర్ల దాదాగిరి పెరిగిపోయింది. కేవలం భద్రత కల్పించడమే తప్ప.. ఇతరుల మీద దాడి చేయడానికి వీల్లేదు. పబ్బులు, ఈవెంట్ల దగ్గర వీరి ఆగడాలు హద్దు అదుపులేకుండా మితి మీరుతున్నాయి. పోలీసు ఉన్నతాధికారులు.. ప్రభుత్వం స్పందించి.. దీనిపై చర్యలు తీసుకోవాలని.. వెంటనే ఓ నియమావళిని.. ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. తెలంగాణ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ అసోసియేషన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి అన్నారు.